## నేడు ప్రజా ఫిర్యాదుల
# పరిష్కార కార్యక్రమం



**అమలాపురం.నవంబర్ 24.(నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ వద్ద సోమవారం యధావిధిగా ప్రజల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో ఈ విషయాన్ని మీడియాకు తెలియజేశారు అమలాపురం లోని కలెక్టరేట్ వద్ద యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం జరుగుతుందని సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఏవైనా సమస్యలు ఉంటే అర్జీల రూపంలో అధికారులకు అందిస్తే పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు .అలాగే డివిజన్లో అన్ని మండల కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల యొక్క పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండలాల్లోఅర్జీదారులు అర్జీల రూపంలో అధికారులకు అందిస్తే పరిష్కార చర్యలు తీసుకుంటారనిఆయన ప్రకటనలో తెలిపారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకునే
## వ్యక్తి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు



**మాడుగుల నవంబర్ 24 నవభూమి** రాష్ట్ర నూతన కొప్పు వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పి.వీ.జి కుమార్ శనివారం నియోజక వర్గంలో కె.కోటపాడు మండలం లోని కింతాడ పంచాయితీ లో మండల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం తనను వెలమ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించి బాధ్యతలు అప్పగించిన చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే మంత్రి నారా లోకేష్ , అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ , నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.అలాగే రాష్టం లో ఉన్న కొప్పు వెలమ సంక్షేమ అభివృద్ధికి తనకు వీలైనంత వరకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి గిరిజన విద్యార్థి కష్టపడి చదవాలి..
# ఉన్నత స్థాయికి ఎదగాలి






## కేదవరంలో గౌరీ దేవి ఉత్సవాల్లో
# పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని

◆ ఘనంగా ముగిసిన కేతవరం గౌరీదేవి ఉత్సవాలు



**దెందులూరు నవంబర్ 24 నవభూమి** దెందులూరు మండలం పోతునూరు గ్రామపంచాయతీ శివారు కేదవరంలో ని గ్రామ దేవత గౌరి దేవీ ఉత్సవాలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పాల్గొని అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కేదవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ నియోజకవర్గ ఇంచార్జ్ . ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జూనియర్ ఎన్ టి ఆర్ అభిమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ బాబు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లుబాబు) తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు లను పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరి దేవి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెను బోయిన మహేష్ యాదవ్.రాష్ట తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావేటి శ్రీనివాసరావు.నియోజకవర్గ. క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య నున్న లక్ష్మణ్ లు అమ్మ వారి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు గవర సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు కాళ్ల అప్పారావు. మళ్ల వెంకటేశ్వరరావు .రాపేటి రాంబాబు. పిల్ల పైడిరాజులతో పాటు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టవద్దు




2

## అనాధాశ్రమంలో చిన్నారులకు అన్నదానం



**బాపట్ల నవభూమి:** బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెడ్స్ 10 ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ గుంటూరు వారి ఆదేశాల మేరకు ఎన్‌సీసీ డే పురస్కరించుకుని శనివారం పట్టణంలోని దగుమల్లివారిపాలెంలో ఉన్న హెూప్ అనాధాశ్రమంలోని 35 మంది చిన్నారులకు ఎన్‌సీసీ క్యాడెడ్స్ అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఎన్‌సీసీ కేర్ టేకర్ పి.నవ భాను మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన ఎన్‌సీసీ క్యాడేట్స్ కు ఎదుటి వారికీ సేవ చేయాలనే ఒక ఆలోచన ఆశయం కలుగుతుందని అన్నారు. ఎన్‌సీసీ డే పురస్కరించుకొని అనాధ ఆశ్రమంలోని పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందనీ ఎన్‌సీసీ కేర్ టేకర్ పి.నవ భాను తెలిపారు.ఈ కార్యక్రమంలో హెూప్ అనాధ ఆశ్రమం వార్డెన్ బ్యూలా, కళాశాల పిడి విజయలక్ష్మి, కళాశాల ఎన్‌సీసీ క్యాడేట్స్ పాల్గొన్నారు.

## శ్రీ పాటిమ్మతల్లి అమ్మవారికి బోనాలు సమర్పణ

### యలమర్తి వారి ఆడపడుచు శ్రీ పాటమ్మ తల్లికి నూతన వస్త్రాల బహూకరణ



**దెందులూరు నవంబర్ 24 నవభూమి** మండలంలోని సంతానలక్ష్మిగా. చల్లని తల్లిగా పేరుపొందిన చల్ల చింతలపూడి- పెరుగు గూడెం- తిమ్మన్నగూడెం- గ్రామాల మధ్య వెలసిన గ్రామ దేవత యలమర్తి వారి ఆడపడుచు శ్రీ పాటిమ్మ తల్లి అమ్మవారి కి పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్. శ్రీ పాటిమ్మ తల్లి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ యలమర్తి హేమ శ్రీనివాస్ దంపతులు అమ్మవారికి నైవేద్యం బోనాలను సమర్పించారు. ఆదివారం శ్రీ పాటిమ్మ తల్లి అమ్మవారికి పట్టు వస్త్రం చీర సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పాటమ్మ తల్లి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ దంపతులు యలమర్తి శ్రీనివాస్ హేమలత దంపతులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించి ప్రత్యేక పూలతో పూజలు నిర్వహించారు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున శ్రీ పాటిమ్మతల్లిని దర్శించుకున్నారు.

### ప్రతి గిరిజన విద్యార్థి కష్టపడి చదవాలి..

# ఉన్నత స్థాయికి ఎదగాలి

- విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం అభినందనీయం:మేయర్ స్రవంతిజయవర్ధన్
- గిరిపుత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు
- వ్యాసరచన పోటీకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది











**నెల్లూరు,నవంబర్ 24,(నవభూమి)::**ప్రతి గిరిజన విద్యార్థులందరూ కష్టపడి చదివి.. ఉన్నత స్థాయికి ఎదగాలని నెల్లూరు మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆకాంక్షించారు.గిరిపుత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని అయ్యప్ప గుడి దగ్గర ఉన్న గుర్రం బాబయ్యా కల్యాణమండపంలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలకు జిల్లా నలుమూలల నుంచి విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు నగర మేయర్ స్రవంతిజయవర్ధన్,ఉలవపాడు జెడ్.పి.టీసి చేవూరు అరుణా,సంఘాల నాయకులు పాల్గొని... బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ గిరిపుత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిర్సాముండా జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం ద్వారా బ్రిటిషర్లతో స్వాతంత్ర్యం కోసం పోరాడి గిరిజనుల పోరాట పటిమను చాటి చెప్పిన వ్యక్తి బిర్సాముండా చివరికి బ్రిటిషర్ల చేతిలో జైలులో విషప్రయోగానికి గురై వీరమరణం పొందిన మహనీయులు బిర్సాముండా గుర్తు చేశారు.అంతే కాకుండా గిరిజన విద్యార్థులలో ఈ వ్యాసరచన పోటీలు పోటీ తత్వాన్ని పెంపొందించి.. వారి వ్యక్తిత్వ వికాసాన్ని ఇటువంటి వ్యాసరచన పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.విద్యార్థిని, విద్యార్థులకు నైపుణ్యం తెచ్చే విధంగా వ్యాసరచన పోటీలు నిర్వహించిన గిరిపుత్ర ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం గిరిపుత్ర ఫౌండేషన్ నిర్వాహకులు చేవూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ వ్యాస రచన పోటీలకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన విద్యార్థిని,విద్యార్థులకు వారిని ప్రోత్సహించి ఉపాధ్యాయులందరికీ,తల్లి తండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు,విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టవద్దు

## నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు,నవంబర్ 24 ,(నవభూమి)** ఫీజులు సకాలంలో చెల్లించ లేదని విద్యార్థులను వేధించ వద్దని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ హెచ్చరించారు. కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ చేయలేదనే కారణంతో క్లాసులకు రానివ్వక పోవడం,ప్రాక్టికల్స్ కు హాజరు కానివ్వక పోవడం,పాస్ సర్టిఫికెట్లు జారీ చేయకపోవడం వంటి అంశాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని,ఫీస్ రీయింబర్స్ మెంట్ విషయంలో విద్యార్థినీ విద్యార్థులను వేధింపులకు గురిచేస్తే కళాశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నేరుగా కాలేజీలకు విడుదల చేస్తామని,పాత బకాయిలు కూడా క్రమంగా విడుదల చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించినందున పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులను ఫీజులు విషయమై వేధించరాదని కలెక్టర్ కోరారు.ఈ మేరకు కళాశాలల ప్రిన్సిపల్స్ తో విద్యాశాఖ అధికారులు సమావేశం ఏర్పాటు చేసి ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయమై విద్యార్థులను తరగతులకు హాజరు కానివ్వడం లేదని లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కానివ్వలేదని,పాస్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని జిల్లాలో ఎక్కడైనా ఫిర్యాదు అందితే,సదరు యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపామని కలెక్టర్ ఆనంద్ చెప్పారు.

## దెందులూరులో ఘనంగా క్రీస్తు రాజు మహోత్సవం వేడుకలు



**దెందులూరు నవంబర్ 24 నవభూమి** ప్రతి ఒక్కరూ చెడు మార్గమును విడిచి మంచి మార్గమైన నీతి నిజాయితీ న్యాయం సేవా దయ గుణంతో ఆధ్యాత్మిక చింతన కలిగి దేవునియందు భయభక్తులు కలిగి మంచిగా జీవనాన్ని కొనసాగించాలని దెందులూరు ఆర్.సి.యం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ అమ్మన్ రాజా అన్నారు. ఆదివారం మండలంలోని దెందులూరు ఆర్.సి.యం చర్చ్ లో క్రీస్తు రాజు మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగా ఘనంగా జరిగింది .చర్చి ఫాదర్ అమన్ రాజా. సంఘస్తులు విశ్వాసులు గ్రామ పెద్దలు సంఘస్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆనంద్ సహాయక గురువులు కళ్యాణ్. బాలరాజు ఉపదేశి ఉపాధ్యాయులు ఉన్నారు

## గౌడ్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి వేమన రాము గౌడ్ జన్మదిన వేడుకలు

**దెందులూరు నవంబర్ 24 నవభూమి** గౌడ్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గౌడ్ సంఘం జిల్లా నాయకులు తెలుగుదేశం పార్టీ చల్ల చింతలపూడి గ్రామ పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. టిడిపి రాష్ట్ర నాయకులు కమ్మశివరామకృష్ణ తదితరులు రాము గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాము గౌడ్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పెన్నులు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ. మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు. తెలుగుదేశం పార్టీ గ్రామ కార్యదర్శి తూంపాటి ఆంజనేయులు. పుసులూరి ప్రసాద్. పుసులూరి యుగంధర్. టిడిపి సీనియర్ నేత మోదుగుమూడి రాంబాబు. గౌడ్ సంఘం దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు మొదుగుమూడి పండు. మొదుగూమూడి శ్రీను. ఎర్రంశెట్టి నాగరాజు. నాగనబోయిన శ్రీనివాసరావు. తదితరులు రాము గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



### ప్రజలందరికీ అందుబాటులో

# బాబు ఫంక్షన్ హాల్

- బాబు ఫంక్షన్‌హాల్‌ను ప్రజలందరూ ఆదరించాలి
- నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్
- బాబు ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన అబ్దుల్ అజీజ్,గిరిధర్ రెడ్డి
- అజీజ్,గిరిధర్‌రెడ్డిలకు ఘనస్వాగతం పలికిన ఫంక్షన్‌హాల్ నిర్వాహకులు







**నెల్లూరు,నవంబర్ 24,(నవభూమి)::** నెల్లూరు నగరం నడిబొడ్డిలో ఉండాల్సిన ఫంక్షన్ హాల్ ను అత్యాధునిక సౌకర్యాలతో వైయస్సార్ నగర్ ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా బాబు ఫంక్షన్ హాల్ ప్రారంభించడం ఎంతో శుభ పరిమాణం అని నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజిజ్ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఎన్జీవో లేఔట్ లో వైయస్సార్ నగర్ దగ్గర నూతన బాబు ఫంక్షన్ హాల్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,పలువురు ప్రముఖులు పాల్గొని.. బాబు ఫంక్షన్ హాల్ అధినేత షేక్ బాబు,షేక్ సోహెల్,షేక్ గౌస్,బంధుమిత్రులతో కలిసి బాబు ఫంక్షన్ హాల్ ను అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజిజ్ మాట్లాడుతూ వైయస్సార్ నగర్ లో నూతన బాబు ఫంక్షన్ హాల్ ను అద్భుతంగా నిర్మించారన్నారు.ఈ ఫంక్షన్ హాల్ ద్వారా ఫంక్షన్ హాల్ అధినేత బాబు అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నారని కొనియాడారు.ప్రజలందరూ బాబు ఫంక్షలను ఆదరించాలని కోరారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా వైయస్సార్ నగర్ లో బాబు ఫంక్షన్ హాల్ నిర్మించిన బాబు ఫంక్షన్ హాల్ అధినేత బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. బాబు ఫంక్షన్ హాల్ అధినేత బాబు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని వైఎస్ఆర్ నగర్ ప్రాంతంలో



నూతన బాబు ఫంక్షన్ హాల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ ఫంక్షన్ హాల్ ప్రారంభానికి విచ్చేసిన అబ్దుల్ అజీజ్,కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.రూరల్ ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా పెళ్లిళ్లు, శుభకార్యాలు నిర్వహించుకునే విధంగా బాబు ఫంక్షన్ హాల్ ను అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు.రూరల్ ప్రజలందరూ బాబు ఫంక్షన్ హాల్ ను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాబు ఫంక్షన్ హాల్ సిబ్బంది,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ భవిష్యత్తుతరాల ఉనికికై పోరాటం తప్పదు

**వై రామవరం నవభూమి న్యూస్ :** ఆదివారం నాడు వై రామవరం మండలం తోట కూర పాలెం లో ఆదివాసి సంక్షేమ పరిషత్(274/16) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను హాజరై మాట్లాడు తూ ఆదివాసిలకు రాజ్యంగ హక్కులు దక్కాలి అంటే ఉద్యమించక తప్పదు అని, ఉద్యమిస్తే నే ఆదివాసీ కి ఉనికి ఉంటుంది అని లేదంటే భవిష్యత్తు ప్రశ్నార్ధకమే అన్నారు. ఆదివాసీ సంఘాలు ఎన్ని ఉద్యమాలు చేసిన ఆదివాసీ ల్లో ఐక్యత, పోరాట పటిమ ప్రశ్నించే తత్వం లేకుంటే మన రాజ్యాంగ ఫలాలు అందని ద్రాక్ష గానే మిగిలి పోతాయని అన్నారు. ఆదివాసీ యోధుల స్ఫూర్తి నేటి యువత లో లేకపోవడం వలెనే మన జీవో లు చట్టాలు కోల్పోతున్నాము అని, ముఖ్యం గా ఆదివాసీ ఉద్యమం తీవ్ర తరం చేయాల్సిన సమయం అస్సన్నమైంది అని పిలుపునిచ్చారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ పోరాట ఫలితం గానే జీవో నెంబర్ 3 వచ్చింది. కానీ మన నిర్లక్ష్యం, పాలకుల అసమర్ధత వలన జీవో నెంబర్ 3 రద్దు అయింది. అలాగే నేడు నాన్ ట్రైబల్ ఏజెన్సీ భూములు పై హక్కులు అడుగుతుతున్నారు. మన ట్రైబల్ బినామీ మాటున వేల ఎకరాలు ఇప్పటికే నాన్ ట్రైబల్ దోచుకున్నారు. 1/70 చట్టం రద్దు అయితే ఇంకా ఆదివాసీ లకు ఏజెన్సీ లో నిలువ నీడ ఉండదు అని కావున చట్టాలపై అవగాహనా పోంది ప్రతి ఆదివాసీ ఉద్యమించాలి అని పిలుపు నిచ్చారు. కార్యక్రమం లో సర్పంచ్ బచ్చల అమ్మలు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబు రావు, పీట ప్రసాద్, పల్లాల మంగిరెడ్డి, బచ్చుల లక్ష్మి కాంతం, విందెలా భూదేవి, కడబాల రమేష్ రెడ్డి, రాజారావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. .



నవభూమి



# నెల్లూరు జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వనమహోత్సవం





**నెల్లూరు,నవంబర్ 24,(నవభూమి)::**నెల్లూరు జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వన మహోత్సవం సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కనుపర్తిపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వళ్ళదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్తీకమాస వనమహోత్సవానికి నెల్లూరు జిల్లాలోని వివిధ మండలాల నుంచి గౌడ బంధుమిత్రులు పాల్గొని.. కార్తీక మాస వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ వన మహోత్సవానికి సహకరించిన దాతలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం (ఏపీజేఈ డబ్ల్యూ) గౌరవ అధ్యక్షులు దద్దోలు రమణయ్య గౌడ్,జిల్లా అధ్యక్షులు తాళ్లూరు మల్లికార్జున్ గౌడ్,ప్రధాన కార్యదర్శి జడపల్లి రాజారావు గౌడ్,అసోసియేట్ ప్రెసిడెంట్ దద్దోలు చక్రపాణి గౌడ్,ట్రెజరర్ పరసుబోయిన తిరుపతి గౌడ్,గౌడ బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభినందన సభకు సభా వేదిక సభాస్థలాన్నిను పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**వింజమూరు,నవంబర్ 24,(నవభూమి)::** ఉదయగిరి నియోజకవర్గం స్థాయి కార్యకర్తల అభినందన సభ జరిపేందుకు నాయకులు సమాయత్తమవుతున్నారు.ఎన్నికలు జరిగి నాలుగు నెలల గడుస్తున్న నేపథ్యంలో డిసెంబర్ 3 వ తేదీన అభినందన సభ జరిపేందుకు నిర్ణయించారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అందుబాటులో ఉన్న వింజమూరులోని ఎస్ వి ఎస్ కళ్యాణ మండపం మరియు పక్కనే ఉన్న స్థలాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్,నెల్లూరు నుండి వచ్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టీం కలిసి ఆదివారం స్థల పరిశీలన చేశారు.నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సభలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్,జిల్లా నేతలు ఉదయగిరి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారు.. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి,పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య,మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు,సీనియర్ నాయకులు గువ్వల కృష్ణారెడ్డి,వనిపెంట సుబ్బారెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు గురజాల వెంకటరమణయ్య,పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి,చేజర్ల భాస్కర్ రెడ్డి, పాములపాటి మాల్యాద్రి,తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు అండగా ఉంటాం

- ఎలాంటి ఆందోళన వద్దు.. చికిత్స ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది
- జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్

**అనంతపురం, నవంబర్ 24 నవభూమి** గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో మృతిచెందిన, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఇన్చార్జ్ మంత్రి , రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్ భరోసా ఇచ్చారు.ఆదివారం అనంతపురం నగరంలోని కిమ్స్ సవేరా ఆస్పత్రిలో గార్లదిన్నె మండలం తలగాసిపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై బస్సు - ఆటో ఢీకొన్న ప్రమాద ఘటనలో మృతిచెందిన, గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను, వారి కుటుంబ సభ్యులను జిల్లా ఇన్చార్జ్ మంత్రి టీజీ.భరత్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, జిల్లా ఎస్పీ పి.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారితో జిల్లా ఇన్చార్జ్ మంత్రి మాట్లాడారు. డాక్టర్లు బాగా వైద్యం అందిస్తున్నారా, ప్రమాదం ఎలా జరిగింది అంటూ వివరాలు ఆరా తీశారు. మంత్రి టీజీ.భరత్ మాట్లాడుతూ గాయపడిన వారికి ఎలాంటి ఆందోళన వద్దని ధైర్యం చెప్పారు. చికిత్స ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. 24 గంటలు దాటిన తర్వాత బాధితులకు మళ్ళీ సిటీ స్కాన్ చేయాలని, అనంతరం కూడా ఇంకా చికిత్స అవసరమైతే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందని తెలిపారు. బాధితులకు మంచి చికిత్స అందించాలన్నారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను, అనంతరం చికిత్సకి సంబంధించిన వివరాలను జిల్లా ఇన్చార్జ్ మంత్రికి జిల్లా కలెక్టర్ వివరించడం జరిగింది.





## పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం

# ఎంత ఖర్చైనా చేస్తుంది:పరిటాల సునీత

- సీఎంఆర్ఎఫ్ ద్వారా కష్టాల్లో ఉన్న కుటుంబాల్ని ఆదుకుంటోంది
- 15మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల సునీత

**రాప్తాడు-నవభూమి:** పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం 15మందికి 11.10లక్షల రూపాయల చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య ఖర్చులతో అప్పుల భారంలో ఉన్న తమను ఆదుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ పేదల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ రోజు డబ్బు గురించి ఆలోచించలేదన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందిన వారికి ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద వారికి ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఇలాంటి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తున్నారని సునీత అన్నారు. ఎవరైనా సరే అర్హత ఉండి.. చికిత్సలకు సంబంధించిన బిల్లులు సమగ్రంగా అందిస్తే.. కచ్చితంగా సాయం అందుతుందని సునీత భరోసా ఇచ్చారు...



# మృతులకు నివాళులర్పించిన ఎమ్మెల్యేలు బండారుశ్రావణి,ఎంఎస్ రాజు

**అనంతపురం నవంబర్ 24 నవభూమి** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం తలగాసిని పల్లి క్రాస్ వద్ద ఆర్టీసి బస్సు వ్యవసాయ కూలీలతో వెళుతున్న ఆటోను ఢీ కొట్టడం వల్ల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన పుట్లూరు మండలం, ఎల్లుట్ల గ్రామానికి చెందిన వారి భౌతికకాయాలను శింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ ,మడకశిర శాసనసభ్యులు %ు% టీటీడీ బోర్డు మెంబర్ ఎం. ఎస్ రాజు సింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ,ఆలం నరస నాయుడు సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణించిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యేలు బండారు శ్రావణి శ్రీ, ఎమ్మెస్ రాజు భరోసా ఇచ్చారు. వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.





# శ్రీ మౌనగిరి హనుమత్ క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం

**ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ హామీ**

**7వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారికి పట్టు వస్త్రాల సమర్పణ**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన సునీత, శ్రీరామ్-జ్ఞాన దంపతులు**





**అనంత పురం నవంబర్ 24 నవభూమి** హంపాపురం సమీపంలోని శ్రీ మౌనగరి హనుమత్ క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. 39 అడుగుల ఎత్తు, 150టన్నుల బరువుతో ఏకశిల ఆంజనేయస్వామి విగ్రహంతో ఏర్పాటైన మౌనగిరి క్షేత్రం 7వ వార్షికోత్సవంలో పరిటాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పరిటాల సునీతతో పాటు పరిటాల శ్రీరామ్, జ్ఞాన దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిసరాలన్నీ పరిశీలించారు. ఇక్కడ భక్తులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని నిర్వాహకులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా సునీత మాట్లాడుతూ మౌనగిరి క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడ భక్తులకు అవసరమైన గదులు, తాగునీరు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అలాగే జాతీయ రహదారి నుంచి మౌనగిరి క్షేత్రం వరకు రోడ్డు కూడా వేయిస్తామని సునీత అన్నారు...

# రైతులు వరిపంట కోతలను వాయిదా వేసుకోవాలి



**మాడుగుల నవంబర్ 24 నవభూమి** మాడుగుల : మండలం లోని రైతులు వరి పంట కోతలను వాయిదా వేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి ఎమ్.వాసుదేవ రావు ఆదివారం సూచించారు.ఈ నెల 26 , 27 తేదీలలో వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపిన నేపథ్యం లో రైతులు వరి పంట కోతలను వాయిదా వేసుకోవాలి.వరి పంట పొలాల్లో నిల్వ ఉన్న నీటిని పొలం నుంచి బయటకు వెళ్ళే మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే ఇప్పటికే కోత కోసిన వరి పనలను వెంటనే పొలంలో చిన్న చిన్న కుప్పలుగా , గాలి బడిపలుగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## చెరువులకు నీళ్లు ఇచ్చిన

# చరిత్ర చంద్రబాబుదే

- 2047 కల్లా పేదరికం లేని ఆర్థిక ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే చంద్రబాబు ధ్యేయం
- ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అనంతపురం నవంబర్ 24 నవభూమి** చెరువులకు నీళ్లు ఇచ్చిన చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమైందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం చెరువు కింద ఉన్న ఆయకట్టు భూములకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదివారం నీటిని విడుదల చేశారు. ముందుగా బుక్కపట్నం చెరువు లో ఉన్న గంగ కు రైతులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజ చేసి తూము గేట్లు ఎత్తి ఆయకట్టుకు నీటిని విడుదల చేసిన అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఒకసారి గత చరిత్రను పరిశీలిస్తే ఈ ప్రాంత చెరువులకు నీళ్లు ఇచ్చిన ఘనత ఒక తెలుగుదేశం ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందనన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే ,టిడిపి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ బడ్జెట్ లో సుమారు 16 వేల కోట్లపైగా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వీటికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2047 విజన్ లక్ష్యంతో పేదరికం లేని ఆర్థిక ఆంధ్రప్రదేశ్ గా మార్చాలనే లక్ష్యంతో పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు ఈ రాష్ట్రానికి పూర్వం అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా పేరు ఉండేదని దాన్ని తిరిగి కొనసాగిస్తూ స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ముందుకు పోతొందన్నారు. అదేవిధంగా అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాలను హార్టికల్చర్ ,అగ్రికల్చర్ హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాదిస్తోందన్నారు. వీటితోపాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉదేశ్యంతో బుక్కపట్నం చెరువులో బోటింగ్ ను ఈ మధ్యనే ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు .ఈ ప్రాంతంలో రెస్టారెంట్లు ,ప్రత్యేక హోటల్స్ ఏర్పాటుకు కొన్ని కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సాధించినట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రానికి ఈ ప్రాంతానికి ఆదాయం పాటు అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం చెరువును ఎల్లప్పుడూ పూర్తిగా నీటితో నింపి మధ్యలో సత్యసాయి బాబా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. ముఖ్యంగా బుక్కపట్నం చెరువు ఉమ్మడి అనంతపురం జిల్లాలో అతిపెద్ద చెరువు అన్నారు.

# ఘనంగా భక్త కనకదాసు జయంతి

- రాష్ట్ర మంత్రి సవిత,ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి
- కురుబాల ఆరాధ్య దైవం భక్త కనకదాసు
- కనకదాసు జీవితం ఆదర్శనీయం





**ఎమ్మిగనూరు, నవంబరు 24 (నవభూమి):** కురుబుల ఆరాధ్య దైవం భక్త కనకదాసు జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భక్త కనకదాసు జీవితం ఆదర్శనీయమని, తత్వవేత కవి, సంగీతకారుడు, సర్వకర్త అయిన భక్త కనకదాసు ఆదర్శమూర్తిని రాష్ట్ర మంత్రి సవిత, ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ గ్లోబల్ ఇండస్ పాఠశాల ఆవరణలో శ్రీభక్త కనకదాసు జయంతిని పురస్కరించుకొని కార్తీక మాస, వనభోజన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి సవిత,కర్నూలు జిల్లా పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, స్థానిక శాసన సభ్యులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి , హజరైనారు. ముందుగా ఎమ్మిగనూరు పట్టణంలో శివ సర్కిల్ నుంచి బైక్ ర్యాలీగా గ్లోబల్ స్కూల్ మైదానంకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ భారతీయ తత్వవేత కవి, సంగీతకారుడు, స్వరకర్త, అయిన కనకదాసు కర్ణాటక సంగీతం కోసం ఎనలేని సేవ చేశారన్నారు. కర్ణాటక లో జన్మించిన భక్త కనకదాసు మంచి విద్యవంతులుగా సమాజాన్ని అన్ని కోణాలలో సూక్ష్మ పరిశీలన చేశారని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు, బీరప్ప, నందవరం ఐటిడిపి మండల అధ్యక్షులు కురుబ వీరేష్,సభ్యులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, కురుబ సంఘం నాయకులు కురుములు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవభూమి



# శోకసంద్రంలో ఎల్లుట్ల

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి

## మృతులకు రూ.10 వేలు ఆర్థిక సహాయం



**అనంతపురం నవంబర్ 24 నవభూమి** గార్లదిన్నె మండలం తలగాసిపల్లి క్రాస్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన అనంతపురం వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి.పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన ఈ 8 మందికి సాంబ శివారెడ్డి, శింగనమల సమన్వయకర్త వీరాంజనేయులు, ఎంపిపి రాఘవరెడ్డి, జడ్పీటీసీ గోపాల్ రెడ్డినివాళులర్పించారు.మృతుల కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. తక్షణ సహాయం కొరకు ఒక్కో మృతుడి కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు.ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ.. ఈ ఘటన చాలా బాధాకరమని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందాలని కోరారు. బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వం మరింత ఆదుకోవాలని కోరారు.

# నేటి నుంచి క్రిస్మస్ నెల ప్రారంభం



**బాపట్ల నవభూమి–:** ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆర్భాటంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ నెల నేటి నుంచి ప్రారంభం కానుంది.డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ పండుగ కాగా ఆ పండుగకు నెల రోజులు ముందు నుంచి ఈ పండుగ నెల ప్రారంభమవుతుంది.తెల్లవారుజామున నాలుగు గంటలకు నెలరోజుల పాటు ప్రార్ధన మందిరాల్లో క్రీస్తు పుట్టుకకు సంబంధించిన ప్రత్యేక గీతాలు పాడుతూ పుట్టుకను జ్ఞాపకం చేసుకుంటూ ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారు.ఈ సందర్భంగా గ్రామ గ్రామాల వాడ వాడల నేటి క్రిస్మస్ పండుగ సందర్భంగా యువకులు ఎంతో ఉత్సాహంగా స్టార్లు (నక్షత్రాలు) ఏర్పాటు చేస్తారు.క్రిస్మస్ పండుగపై చిన్నారులు,యువకులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారు.క్రిస్మస్ పర్వదిన్నని పురస్కరించుకుని అంగ రంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తారు.

# యాదవ కార్తీక వన సమారాధన మహోత్సవం

**బాపట్ల నవభూమి–:** సూర్యలంక తీరంలోని నగర వనంలో ఏర్పాటు చేసిన యాదవకార్తీక వన సమారాధనకు ముఖ్యఅతిథిగా చీరాల ఎమ్మెల్యే మద్దనూరి మాలకొండయ్య పాల్గొని యాదవులందరూ ఐకమత్యంగా ఉండి రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలన్నారు.సూర్యలంక తీరాన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తే పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు.అనంతరం యాదవులందరూ ఆయనను సన్మానించి సహా పంక్తి భోజనాలు చేసినారు.పిల్లల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.వన సమారాధనలో గోలపల శ్రీనివాసరావు,మద్దిబోయిన సోమరాజు,పులి వాసు,పిన్ని బోయిన ప్రసాద్,తోట నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యా పురస్కారాలు అందించి

# ప్రోత్సహించడం అభినందనీయం

## ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



**బాపట్ల నవభూమి–:** కాపువన సమారాధనలో పేద కాపు విద్యార్థులకు విద్యా పురస్కారాలు అందించి ప్రోత్సహించడం అభినందనీయమని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు,ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు.బాపట్ల కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో సూర్యలంక జీడిమామిడి తోటలో కాపు వన సమారాధన ఏర్పాటు చేశారు.నియోజకవర్గంలో ఉన్న పేద కాపు విద్యార్థులకు రూ .19 లక్షల రూపాయల విద్యా పురస్కారాలు అందించి ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమానికి అపర్ణ మేరైన్స్ అధినేత మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కాపు సామాజికవర్గానికి చెందిన పలువురు వైద్యులు,వివిధ హోదాలలో పని చేస్తున్న ఉద్యోగులు,రాజకీయ నాయకులు కాపు పెద్దలు సంఘీయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురస్కారాలు అందుకున్న విద్యార్దులు వివిధ హోదాలలో సభలో ఆసీనులైన పెద్దలను స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు.కాపు జాతిని అభివృద్ధి పదంలో నడిపించటానికి తన శాయశక్తులా కృషి చేస్తున్న మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ బాపట్ల కాపు సేవా సంఘం కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి ధన్యవాదాలు తెలిపారు.వనసమారాదన పేరుతో విద్యారులను ప్రోత్సహించడమే కాకుండా,వితంతువులకు కుట్టు మిషన్‌లు కూడా అందించి చేయూత నివ్వడం హార్ధించ దగిన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు,కాపు సంఘం పెద్దలు పి.భాస్కర రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ నరాల శెట్టి ప్రకాష్, జనసేనా నియోజక సమన్వయకర్త నామన శ్రీమన్నారాయణ,కాపు పెద్దలు అంబటి మురళీ,కాకినాడ ఎక్సైజ్ కమిషనర్ చైతన్య మురళీ,గుంటూరు, చీరాల బాపట్లకు చెందిన వివిధ హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్యులు,గుండ్రెడ్డి సత్యనారాయణ,కోటికలపూడి సురేష్,పాలెం సుబ్బారావు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు తదితురులు పాల్గొన్నారు.

# మన్యంలో చలిపులి

**పాలకొండ–నవభూమి:** పార్వతీపురం మన్యం జిల్లాలో చలి తీవ్రత పెరుగుతోంది. నిన్న మొన్నటి వర కు వర్షాకాలంలో కూడా ఎండ తీవ్రత 40 డిగ్రీల వరకు కొనసాగింది. గత నాలుగు రోజులుగా జిల్లాలోని అన్ని మండలల్లో ఉష్ణో గ్రతలు తగ్గుతూ వస్తున్నాయి. పగటి ఉష్ణో గ్రతలు గడిచిన నాలుగు రోజుల్లో గరిష్టంగా 30 డిగ్రీ ల వరకు ఉండగా... కనిష్టం 17 డిగ్రీలకు పడిపోయింది. వీటితో పాటు చలిగాలులు పెరగడంతో అన్ని వయసలు వారూ ఇబ్బంది పడుతున్నారు. సీతంపేట, భామిని, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, సాలూరు, పాచిపెంట తదితర మండలాల్లో రాత్రి వేళల్లో 15 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయినట్టు తెలుస్తోంది. దీనితో సాయంత్రం ఐదు నుంచి ఉదయం 8 గంటల వరకు బయటకు వచ్చేందు కు జంకుతున్నారు. తెల్లవారుజామున రెండు, మూడు నుంచి ఉదయం ఏడు గంటల వర కు మన్యం జిల్లా అంతటా మంచు దుప్పటి కమ్ముకుంటోంది. ఆ సమయంలో రహదా రులపై వాహనాల హెడ్‌లైట్లు వేసుకొని ప్రయాణం సాగిస్తున్నారు. నవంబరు నెలలోనే చలి తీవ్రత ఇలా ఉంటే డిసెంబరు, జనవరిలో ఏ స్థాయిలో ఉంటుం దోనని బెంగ పెట్టు కుంటున్నారు.ఆస్తమా బాధితులు జాగ్రత్త ఆస్తమా, న్యూమోనియా, సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా... చల్లటి ఆహారం తీసుకున్నా... ఏసీ గదుల్లో ఉన్నా ఆస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే ఆస్తమా, న్యూమోనియా రోగులకు మరంత అసౌకర్యంగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఆస్తమా, న్యూమోనియాతో బాధ పడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.వేడినీరు తాగాలి...శాశ్వత, చెవి, ముక్కు, గొంతు సమస్యలు ఉన్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడి చేసి వడబోసుకొని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దు, గొంతునొప్పి ఉన్నవారు ప్రతిరోజూ రెండుసార్లు వేడిచేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి పుక్కిలించాలని వైద్యులు చెబుతున్నారు.వ్యాధుల ముప్పు చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఆయాసం, స్వైన్‌ఫ్లూ కేసులు పెరిగే అవకాశం ఉంది. ఆస్తమా, అలర్జీ, న్యూమోనియా తదితర వ్యాధుల ముప్పు పొంచి ఉంది. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పులతో చల్లటి గాలులలకు శరీరం తెల్లగా పొడిబారినట్టు మారిపోతుంది. పెదవులు పగిలిపోయి ముఖం కాంతిహీనంగా మారుతుంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడతాయి. శరీరంతో తేమశాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. చేతులపై పగుళ్ల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహ రోగులకు వస్తే ఇబ్బందులు ఉంటాయన్నారు. వాతావరణంలో మార్పులతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడేవారి సంఖ్య పెరిగే అవకాశం ఉంది.గుండె జబ్బు బాధితులు అప్రమత్తం గుండెజబ్బులు ఉన్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంది. దీని వల్ల గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయవద్దు. అధిక బరువు, ఆస్తమా, గుండె జబ్బులు ఉన్న వారు వాకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. చలికాలంలో పొగ, మద్యపానా నికి తాగొద్దు. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగొద్దని వైద్యులు చెబుతున్నారు.సాలూరు ఏజెన్సీలో మంచు దుప్పటి సాలూరు ఏజెన్సీలో మంచు దుప్పటితో ప్రకృతి కొత్త అందాలు సంతరించుకుం టోంది. ఉదయం 9 గంటల వరకు మంచు కురుస్తూనే ఉంటోంది. మరోవైపు చలి పెరిగింది. పచ్చని పొలాల్లో మంచుతెరలు చూపరుల కు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.



## ఐక్యమత్యంతోనే ఉన్నతి స్థితికి చేరుకోగలం

### మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్



**బాపట్ల నవభూమి–:** మండలంలోని అదర్శనగర్ జీడిమామిడి తోటలో కాపు కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించామని కాపు సేవా సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు తెలిపారు.కాపు కార్తీక వనసమారాధన పురస్కరించుకొని ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ హాజరైయ్యారు.ఈ కార్యకమంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 465 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమ రథసారథి,మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ సౌజన్యంతో రూ.20 లక్షల విద్యా పురస్కారాల పంపిణీ చేశారన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ కాపుల ఐక్యతతో పాటు ఈ సమాజంలో ఉన్నతి స్థితికి చేరుటకు భవిష్యత్తు తరాలకు విద్య ద్వారానే సాధ్యం అని తెలిపారు.భవిష్యత్తులో ఈ మరిన్ని సేవా, ప్రోత్సాహక కార్యక్రమాలతో సామాజికవర్గ ఉన్నతికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యతిథులుగా పాల్గొన్న వక్తలు సామాజికవర్గ ఉన్నతికి పలు సూచనలు చేశారు.నియోజకవర్గ పరిధిలోని వితంతు,ఒంటరి కాపు మహిళల ఆర్థిక చేయూత కొరకు 20 కుట్టు మిషన్లు,గ్రైండర్లు ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమమునకు ప్రత్యేక అతిథులుగా హాజరైన వైద్యులును స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు భవిష్యత్తు కొరకు కష్టపడాలని కోరారు.అనంతరం మహిళలకు వివిధ ఆటల పోటీలు విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు.

## గాయత్రి హేచరీస్ ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు సందర్శన

**బాపట్ల నవభూమి–:** ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ఆహార సంస్థ, గ్లోబల్ ఎన్విరాన్ మెంటల్ సంస్థ ప్రతినిధులు అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మాన్యూల్,బెరాంజీ,బాపట్ల మండలంలోని గాయత్రి తల్లి రొయ్యల హేచరీస్‌ను సందర్శించారు.తల్లి రొయ్యల పెంపక పాలికిట్స్ యూనిట్స్ ఆక్వాకల్చర్‌లో మంచి యాజమాన్య పద్ధతులు తదితర అంశాలగురించి గాయత్రి హేచరీస్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.సుస్థిరమైన రొయ్యల పెంపకం కొరకు ఆక్వా కల్చర్‌లో వాడే రసాయనాలు తగ్గించే ప్రక్రియలో భాగంగా హేచరీస్ యాజమాన్యం అధికారులను వారి యొక్క అవసరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి భూక్యా సైదా,మత్స్యశాఖ జిల్లా కమీషనర్ డోలా శంకర్, మత్స్యశాఖ జేడి లాల్ మహమ్మద్,మత్స్యశాఖ డిడి డాక్టర్ సురేష్,బాపట్ల మత్స్యశాఖ అధికారులు రవీంద్ర,మరియా దాస్ తదితరులు పాల్గొన్నారు.



## పలువురికి సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత



**మాడుగుల నవంబర్ 24 నవభూమి** నియోజక వర్గం లో నాలుగు మండలాల్లో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి స్థానిక శాసన సభ్యులు బండారు సత్య నారాయణ మూర్తి ఆదివారం చోడవరం లోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఆందజేసారు. నాలుగు మండలాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కూటమి నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే బండారు చెక్కులు అందించారు.8 మంది కి గాను 9 లక్షల 97 వేల 208 రూపాయలు నగదు సంబందించి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అద్దేపల్లి జగ్గారావు , చిటిమిరెడ్డి సూర్య నారాయణ , శరకాన సూర్యనారాయణ, సబ్బవరపు రామునాయుడు , ఉండూరు దేముడు,దాడి ఎరుకు నాయుడు, రొంగలి మహేష్ , పోతల చిన్నం నాయుడు,కన్నూరు సూర్య నారాయణ( కె ఎస్ ఎన్) భీశెట్టి శ్రీనివాసరావు , రాపేటి జోగినాయుడు, రాపేటి రాజ్ కుమార్ నాయుడు, వడ్డాది రంజిత్, పుప్పాల రమేష్ , చొడపల్లి శ్రీనివాసరావు మరువాడ ఈశ్వరరావు ,ఏడువాక గంగరాజు, పీ.వరహాల నాయుడు, మెలిపాక లింగన్న, దండి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రేమల్లె సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయుడికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**హనుమాన్‌జంక్షన్–నవభూమి :** బాపులపాడు మండలం రేమల్లే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయుడు దారపురెడ్డి భాస్కరరావుకు రాష్ట్రసాంఘీక శాస్త్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2024 ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాస నాయుడు మరియు ఆర్జెడి కే విజయభాస్కర్ తదితరులు చేతుల మీదగా విజయనగరంలో హెూటల్ లేక్ ప్యాలెస్ లో అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును అందుకున్న ఉపాధ్యాయులు భాస్కరరావును ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు కెవి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కూనటి సురేష్ లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు సాంఘిక శాస్త్రానికి చేసిన సేవలకు, సామాజిక బాధ్యతలను అనేకం నిర్వహించినందుకు గుర్తింపుగా అవార్డు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు గుర్రం మురళీమోహన్, విజయనగరం సాంఘిక శాస్త్ర గౌరవ అధ్యక్షులు వై ఎల్లమ్మ నాయుడు మరియు అధ్యక్షులు సుంకరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల గర్భగుడిలో నేటికీ నెయ్యి దీపాలే!

**తిరుమల:–నవభూమి:** మనసు నిండా భక్తి నింపుకొని ఆనంద నిలయంలో అడుగు పెట్టగానే భక్తులంతా దివ్యానుభూతికి లోనవుతారు. మరికొన్ని అడుగులు వేయగానే కాంతులీనే శ్రీనివాసుడు కనిపించేసరికి భక్తితో తన్మయత్వం చెందుతారు. జయవిజయుల దగ్గరకు చేరగానే తేజోవంతమైన శ్రీవారి మనోహర రూప దర్శనం చూసి ఆధ్యాత్మికానందంతో పరవశించిపోతారు. అంతా క్షణకాలమే! ఆ కాస్త సమయంలోనే శ్రీనివాసుడి మూలవిరాట్ స్వరూపం భక్తుల మదిలో ముద్రపడిపోతుంది. తిరుమలేశుడి రూపం అంత స్పష్టంగా కపించేలా చేస్తున్నది ఆధునిక విద్యుత్ వెలుగులు కాదు. కేవలం నెయ్యి దీపాలు.

## కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో వైభవంగా కార్తిక దీపోత్సవం







**నెల్లూరు,నవంబర్ 24,(నవభూమి)::** నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేటలో కలిసి ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో 1008 మంది మహిళ భక్తులచే కార్తిక దీపోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది.కార్తీక మాసం సందర్భంగా శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.పుట్ట మట్టితో తయారు చేసిన శివాలయం భక్తులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా 1008 ముత్తికా శివలింగం పూజ,కోటి బిల్వార్చన విష్ణుమూర్తి తులసి పూజ,భక్తులకు ఐదు రకాల పండ్లు,పంచ పాత్ర,పళ్ళెము,విభూది,పాలతో 1008 మంది మహిళలు పాల్గొని.. కార్తిక దీపాలను వెలిగించి.. అమ్మవారికి పాత్రులు అయ్యారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు కోట గురుబ్రహ్మం, గౌరవాధ్యక్షులు కొండ ప్రవీణ్ శంకర్, కార్యనిర్వాహక అధ్యక్షులు శేగు షణ్ముఖరావు, ఎంపీ ఆంజనేయులు,దుగ్గిశెట్టి అశోక్,సురేష్, సత్యనారాయణ,కిషోర్,కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు

## కొండలా పేరుకున్న చెత్త

**తిరుమల, –నవభూమి:** అధికారుల నిర్లక్ష్యం కారణంగా తిరుమలలో మరో కొండను తలపించేలా చెత్త పేరుకుపోయింది. ఇక్కడి పర్యావరణానికి నష్టం కలిగేలా తయారైంది. పచ్చని చెట్ల మధ్య సుమారు లక్ష మెట్రిక్ టన్నుల వ్యర్థాలు గుట్టలు గుట్టలుగా దర్శనమిస్తున్నాయి. సాధారణంగా రోజూ తడిచెత్త 30 టన్నులు, పొడిచెత్త 40 టన్నులు సేకరిస్తున్నారు. దీనిని గోగర్భం డ్యాం సమీపంలోని డంప్‌యార్డ్‌కు తరలిస్తున్నారు. అక్కడ తడిచెత్తను ప్రాసెస్ చేశాక కంపోస్టు తయారు చేసి, మిగిలిన వ్యర్థాలను సిమెంట్ ఫ్యాక్టరీ లేదా పవర్‌ప్రాజెక్టులు ఉండే ప్రాంతాలకు పంపాలి. కానీ ఐదారేళ్లుగా ఈ ప్రక్రియ సరైన రీతిలో జరగలేదు. పొడిచెత్తను కూడా వేరు చేసి పునర్వినియోగం చేయదగిన వాటిని తరలించాల్సి ఉంటుంది. గత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి తరలించడంలో కూడా విఫలమయ్యారు. కంపోస్టు కేంద్రంలో సక్రమ నిర్వహణ జరగలేదు. వచ్చిన చెత్తంతా కుప్పగా పోస్తూ వచ్చారు. దీంతో కొండను తలపించేలా వ్యర్థాలు పోగుబడ్డాయి. ప్రాసెసింగ్ కాంట్రాక్ట్ ఎంపికలోనూ సిఫార్సులు, కమీషన్ల కక్కుర్తి కారణంగా ఈ పరిస్థితి ఎదురైందని సమాచారం. సాధారణంగా 70 టన్నుల చెత్త వచ్చే ప్రాంతం కనీసం మూడెకరాలైనా ఉండాలి. కానీ తిరుమలలోని డంప్‌యార్డ్ ప్రదేశం ఒకటిన్నర ఎకరా మాత్రమే. ఫలితంగా చెత్త గుట్టలుగా మారిపోయాయి. ఈ క్రమంలోనే టీటీడీ బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు తొలి ప్రాధాన్యతగా డంప్‌యార్డ్‌పైనే దృష్టిపెట్టారు.తిరుమలలో పేరుకుపోయిన లక్ష మెట్రిక్ టన్నుల చెత్తను మూడు నెలల్లో తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.